**విలేకరులు కావలెను**

**మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell:9247819181, 8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల | మంగళ వారం 28 మే 2024 | పేజీలు : 4 వెల : రూ.2



## దేశంలో అవినీతిపాలకులే కోటీశ్వరులు

- ప్రజలకు ఉచితాలు నోరూరిస్తూ అధికారంలోకి..
- మహా కోటీశ్వరులుగా ప్రధాన పాత్ర పోషిస్తున్న అవినీతిపరులు..
- నేర చరిత్ర కలవారు మన పాలకులయ్యి దేశం అల్లాడిపోతుంది
- బడా బాబులు బ్యాంకులకు బకాయి పడ్డ లక్షల కోట్ల బకాయిలు మాఫీ..



డెస్క్ మన వార్త : బ్రిటిష్ రాజ్యాధికారాన్ని పారదోలి ప్రజాస్వామ్య దేశంగా భారత్ అవతరించాలని ఆనాడు కోరుకున్న కలలన్నీ చెదిరిపోతున్నాయి. దేశంలో డెమోక్రసీ ప్లూటోక్రసీగా మారింది. దేశ పాలనలో అవినీతిపరులు కోటీశ్వరులుగా.. మహా కోటీశ్వరులు ప్రధాన పాత్ర పోషిస్తున్నారు. అవినీతి విశృంఖలమై.. నేర చరిత్ర కలవారు మన పాలకులయ్యి దేశం అల్లాడిపోతుంది. ప్రజల ఆదాయాలు జాతీయ ఆదాయంలో వారి వాటా క్రమంగా తగ్గిపోతున్నది. దేశ ఆర్థిక అభివృద్ధి తిరోగమనంలో ఉన్నప్పటికీ కార్పొరేట్ వర్గాలకు చెందిన పై స్థాయి బిలియనీర్ల సంఖ్య ప్రతి ఏడాది పెరుగుతుంది. వీరి సంపదలోని పెరుగుదల ఏ విధమైన ఉత్పత్తి క్రమం నుంచి వచ్చింది కాదు. దేశ సహజ వనరులను దేశ సంపదను ప్రభుత్వమే కార్పొరేట్లకు తాయిలాలుగా ఇస్తోంది. దేశంలో బడా కార్పొరేట్ సంస్థ చేతుల్లో దేశంలోని పోర్టులలో 25 శాతం, సిమెంట్ ఉత్పత్తులలో 45 శాతం, స్టీల్ పరిశ్రమంలో 33 శాతం, టెలికాంలో 60 శాతం, బొగ్గు ఎగుమతుల్లో 45 శాతం కేంద్రీకృతమై ఉన్నాయి. అయితే, దేశం సంపద ప్రైవేట్ గుత్త సంస్థల చేతుల్లో కేంద్రీకృతం కారాదని ప్రభుత్వం అలా కాకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లో 39వ అధికరణలో స్పష్టంగా పొందుపరిచారు. మరి సంపద కేంద్రీకృతం అవుతుండడం రాజ్యాంగ ఉల్లంఘన కాదా?ఒక పక్క ద్రవ్యలోటు పేరుతో ప్రభుత్వ సంస్థలను కారు చౌకగా అమ్మేస్తున్నారు. మరో పక్క బడా బాబులు బ్యాంకులకు బకాయి పడ్డ లక్షల కోట్ల బకాయిలు మాఫీ చేస్తున్నారు. గత తొమ్మిదేళ్లలో బ్యాంకులకు బకాయిలు పడిన పెద్దలు 14.56 లక్షల కోట్ల బకాయిలను మాఫీ చేసి కేవలం 15 శాతం మాత్రమే వసూలు చేయగలిగారు. మూడేళ్లలో ప్రభుత్వ రంగ బ్యాంకులకు 12కి కుదించారు. 2021-22 లో ఎఫ్‌డీఐ రూపేనా 4.37 లక్షల కోట్లు మన దేశ ఆర్థిక వ్యవస్థలోకి ప్రవేశిస్తే.. 2022-23 సంవత్సరంలో మన దేశంలోకి విదేశీ పెట్టుబడులు భారీగా తగ్గి 3.67 లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. విదేశీ పోర్ట్‌ఫోలియో పెట్టుబడులు దేశ ఆర్థిక వ్యవస్థను ఎలా దెబ్బతిస్తున్నాయో ఆయా దేశాల ఆర్థిక వ్యవస్థల పతనం చూస్తే తెలుస్తుంది. ఇన్ని దశాబ్దాల అనుభవం ఉన్న ప్రభుత్వాలు విదేశీ పెట్టుబడుల కోసం ఎగబడుతూ చేయని పనిలేదు. 1944లో బాంబే ప్లాన్ ప్రకారం.. స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ సహాయంతో పరిశ్రమ నెలకొల్పి పారిశ్రామికీకరణ జరపాలని నిర్ణయించారు. స్వాతంత్ర్యం తొలి రోజుల్లో సామ్యవాద తరహా సమాజాన్ని స్థాపించాలని.. మన పాలకులు భారత రాజ్యాంగాన్ని రాసుకుని ప్రభుత్వమే అనేక సంస్థలను స్థాపించి సంక్షేమ రాజ్యం బాట పట్టించింది. కానీ నేడు విదేశీ పెట్టుబడులతో స్టాక్ మార్కెట్లో నిధులు కలిసి దేశాన్ని బిలినీయర్ల రాజ్యంగా మారుస్తున్నారు. స్వదేశీ విదేశీ పెట్టుబడి వర్గాల ప్రయోజనాల రక్షణకు భారీగా సబ్సిడీలు కల్పించి ప్రజా బహుళ ప్రయోజనాలు దెబ్బతీస్తున్నారు.

## గుట్కా పాన్ మసాలా పై నిషేధం..



**మన వార్త** రాష్ట్రంలో పొగాకు, నికోటిన్ కలిగిన గుట్కా, పాన్ మసాలాలపై నిషేధం విధిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ డాక్టర్ దాసరి హరిచందన ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వీటి తయారీ, నిల్వ, పంపిణీ, రవాణా, అమ్మకాలపై పూర్తి స్థాయిలో నిషేధం విధించినట్టు ఆమె పేర్కొన్నారు. సాచెట్స్, పౌచెస్, కంటేనర్స్ తదితర ఏ రూపాల్లో ప్యాక్ చేసినవైనా సరే%ా% వీటిపై ఏడాది కాలంపాటు నిషేధం అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నది. రాష్ట్రంలో క్యాన్సర్ కేసులు పెరగడానికి పొగాకు వాడకం ప్రధాన కారణం కావడంతో దానిపై నిషేధం విధించాలని చాలా కాలం నుంచి ఆరోగ్యరంగ నిపుణులు, సామాజికవేత్తలు కోరుతున్న సంగతి తెలిసిందే. క్యాన్సర్ కేసుల్లో ఓరల్ కేసులు గుట్కా, పాన్ మసాల ఉపయోగిస్తున్న వారిలో ఎక్కువగా ఉంటున్నాయి. వీటి వినియోగం వల్ల ఆయా వ్యక్తులు అనారోగ్యంపాలు కావడం, జీవితాన్ని కోల్పోవడమే కాకుండా కుటుంబాలపై ఆర్థికభారం పెరుగుతున్నది. ఒకవైపు చికిత్సకయ్యే ఖర్చు, మరోవైపు పని చేసే శక్తిని కోల్పోవడం, తద్వారా కుటంబాలు చిన్నాభిన్నమవుతున్నాయని ప్రజారోగ్య పరిరక్షణ ఉద్యమకారులు పదే పదే హెచ్చరిస్తున్నారు. ఎట్టకేలకు ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

epaper

చదవడానికి QR కోడ్‌ను స్కాన్ చేయండి

http://manavaartha.net

MANA VAARTHA


## వారణాసిలో తెలంగాణ బీజేపీ నేతలు ప్రచారం

- వారణాసి లోక్‌సభ అభ్యర్థిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ
- బీజేపీ కీలక నేతలు వారణాసి బాట
- వారణాసిలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఓటర్లు అత్యధికం
- మోదీని గెలిపించేందుకు కమలనాథులు తమదైన శైలిలో ప్రచారం



వారణాసి **మన వార్త** : వారణాసి లోక్‌సభ అభ్యర్థిగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఎన్నికల బరిలో దిగారు. ఆ క్రమంలో ఆయనకు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించేందుకు తెలంగాణలోని బీజేపీ కీలక నేతలు వారణాసి బాట పట్టారు. కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు కె. లక్ష్మణ్, ఈటల రాజేందర్ వారణాసి చేరుకున్నారు. మరోవైపు ఆ పార్టీ ఎంపీ బండి సంజయ్.. ఇప్పటికే వారణాసిలో తనదైన శైలిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక ఏపీలోని బీజేపీ అగ్రనేతలు జీవీఎల్ నరసింహారావు, భాను ప్రకాశ్ రెడ్డి, హర్షవర్ధన్ తదితరులు వారణాసిలో మోదీకి మద్దతుగా ప్రచారం చేపట్టారు. అయితే వారణాసిలో దక్షిణాది రాష్ట్రాలకు చెందిన ఓటర్లు అత్యధికంగా ఉన్నారు. మోదీ గెలుపులో వారి ఓట్లు కీలకం కానున్నాయి. ఈ నేపథ్యంలో దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటకకు చెందిన కీలక నేతలంతా వారణాసికి చేరుకుని.. మోదీకి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక వారణాసిలో తుది దశ పోలింగ్.. అంటే జూన్ 1వ తేదీన జరగనుంది. ఈ నేపథ్యంలో వారణాసి లోక్‌సభ నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి మోదీని గెలిపించేందుకు కమలనాథులు తమదైన శైలిలో ప్రచారం చేస్తున్నారు.

## తెలంగాణలో ముగిసిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉపఎన్నిక..



హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ముగిసింది. ఖమ్మం-నల్లగొండ-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికకు సోమవారం పోలింగ్ నిర్వహించారు. ఉదయం 8 గంటలకు ప్రారంభమైన ఈ పోలింగ్ సాయంత్రం 4 గంటలకు ముగిసింది. పోలింగ్ కేంద్రాల్లో క్యూలైన్లలో ఉన్న వారికి ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తున్నారు అధికారులు. మూడు ఉమ్మడి జిల్లాల్లో 34 అసెంబ్లీ స్థానాల పరిధిలో పోలింగ్ జరిగింది. జూన్ 5వ తేదీన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ జరగనుంది. ఈ ఎన్నిక బరిలో కాంగ్రెస్ నుంచి తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్), బీఆర్ఎస్ నుంచి రాకేష్ రెడ్డి, బీజేపీ నుంచి ప్రేమేందర్ రెడ్డి ఉన్నారు. మొత్తంగా 52 మంది అభ్యర్థులు ఈ ఎన్నికల బరిలో నిలిచారు. ఎలాంటి అవాంచనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. సాయంత్రం 4 గంటల వరకే 60 శాతం పోలింగ్ దాటింది. ఇంకా క్యూలైన్లలో చాలా మంది అభ్యర్థులు ఉన్నారు. వారి ఓటింగ్ పూర్తయితే.. పోలింగ్ శాతం మరింత పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. అయితే, 4 గంటల లోపు పోలింగ్ కేంద్రాల్లో ఉన్న వారికి మాత్రమే ఓటు వేసే అవకాశం ఉంది. పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్స్‌లను నల్లగొండ స్ట్రాంగ్ రూమ్‌కు తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ ఎన్నిక ఫలితాలను జూన్ 5వ తేదీన వెల్లడించనున్నారు.

## అక్రమార్కులపై ఉక్కుపాదం

- 50 మంది నకిలీ వైద్యుల గుర్తింపు
- అనుమతులు లేకుండా నిర్వహిస్తోన్న పలు క్లినిక్స్ సీజ్
- పలు చోట్ల నకిలీ ఔషధాలు గుర్తింపు



హైదరాబాద్ **మన వార్త** : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటినుంచి అక్రమార్కుల ఏరివేత విషయంలో దూకుడు పెంచింది. మొన్నటి వరకూ డ్రగ్స్, గంజాయిపై ఉక్కుపాదం మోపిన సర్కార్.. గత నాలుగైదు రోజులుగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రముఖ హోటల్లు మార్కెట్ మాల్స్ పై ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ అధికారుల మెరుపు దాడులు చేశారు. పలు హోటళ్లలో కాలం చెల్లిన ఆహార పదార్థాలు గుర్తించారు. ఇప్పుడు తెలంగాణ వైద్య మండలి అధికారులు పలు క్లినిక్స్‌పై దాడి చేశారు. హైదరాబాద్, మేడ్చల్ పరిధిలోని ప్రాంతాల్లో సోదాలు నిర్వహించారు. ఐడీపీఎల్, చింతల్, షాపూర్‌నగర్‌లలో నిర్వహించిన తనిఖీల్లో 50 మంది నకిలీ వైద్యులను గుర్తించారు. 8 మంది సభ్యులు వేర్వేరు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా నిర్వహిస్తోన్న పలు క్లినిక్స్‌ను సీజ్ చేశారు. కొందరు నకిలీ వైద్యులు ఆరోగ్య కేంద్రాల్లో రోగులను చేర్చుకుని అధికంగా యాంటీ బయాటిక్స్ ఇస్తున్నట్లు గుర్తించారు. డాక్టర్లుగా చెలామణి అవుతూ వారికి అనుసంధానంగా మెడికల్ షాపులు, డయాగ్నొస్టిక్ సెంటర్లు నిర్వహిస్తున్నట్లు గుర్తించారు అధికారులు. దాదాపు 50 మంది నకిలీ వైద్యులపై ఎఫ్ఐఆర్‌లు నమోదుచేసి, ఇద్దరిని జైలుకు పంపారు. నకిలీ వైద్యులు, క్లినిక్స్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులు సూచించారు. తప్పుడు ప్రకటనలతో ఔషధాలు తయారు చేసి ప్రజల్ని తప్పుదోవ పట్టించేలా ప్రకటనలు ఇస్తోన్న తయారీ సంస్థలపైనా తెలంగాణ ఔషధ నియంత్రణ శాఖ అధికారులు కేసులు నమోదు చేశారు. ఈ నెల 23, 24 తేదీల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించిన అధికారులు.. కొన్ని చోట్ల సోదాల్లో నకిలీ ఔషధాలు గుర్తించారు. ప్రజలు ఇలాంటి ఔషధాల పట్ల అలర్ట్‌గా ఉండాలని సూచించారు. నకిలీ మెడిషన్ విక్రయాలపై టోల్‌ఫ్రీ నెంబర్‌కి కాల్ చేసి ఫిర్యాదు చేయాలని డ్రగ్ కంట్రోల్ అధికారులు సూచించారు.

# సుజాతనగర్లో ఎమ్మెల్సీ పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి



**భద్రాద్రి కొత్తగూడెం,మే 27 ( మన వార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర్ లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ బూతుల వద్ద బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలను కలిసి పోలింగ్ సరళిని పరిశీలించిన మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు మరియు వనమా రాఘవేందర్ అనంతరం వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం చేశారు. వీరి వెంట కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ నాయక్,మాజీ ఎంపీపీ భూక్యా విజయలక్ష్మి,రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు పెద్దమల్ల నరేందర్ కుమార్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయ ఈఓ రామకృష్ణ ఆకస్మిక తనిఖీలు..



**వేములవాడ, మే 27 (మన వార్త ప్రతినిధి నందు):**
రాజన్న ఆలయ ఈఓ రామకృష్ణ సోమవారం ఉదయం మెయిన్ టెంపుల్ కళ్యాణకట్ట, విచారణ కార్యాలయము ,లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ ,నందీశ్వర కాంప్లెక్స్ ,గోశాల ,కేదారేశ్వర ఆలయం, మహాలక్ష్మి ఆలయం, తనిఖీలు చేపట్టి ఉద్యోగులు విధులలో నిర్లక్ష్యం వహించరాదని విధిగా సమయపాలన పాటించాలని చేయాలని ఆదేశించారు.వీరి వెంటవారి వెంట నాగుల మహేష్ ఎడ్ల శివ సాయి లక్ష్మణ్ ఉన్నారు.

## రాజన్న ను దర్శించుకొన్న ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్



**వేములవాడ, మే 27 (మన వార్త ప్రతినిధి నందు):**
వేములవాడ కుటుంబ సమేతంగా రాజన్న ను దర్శించుకొన్న ములుగు జిల్లా అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు డా.పి.శ్రీజ ఐఏఎస్.స్వామి వారి దర్శనం అనంతరం నాగిరెడ్డి మండపం లో ఆలయ అర్చకులు శేషవస్త్రం మరియు లడ్డు ప్రసాదం అందజేసి వేదోక్త ఆశీర్వచనం చేశారు.

## రాజన్న ను దర్శించుకునే భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ..

**వేములవాడ, మే 27 (మన వార్త ప్రతినిధి నందు):**
వేములవాడ సోమవారం సందర్భంగా రాజన్న ను దర్శించుకొనేందుకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చినారు ,విరికి ఆలయ ఈఓ రామకృష్ణ సుమారు 5000 వెయిల మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ చేశారు.



## యూనిఫార్మ్స్ కుట్టుట వేగవంతం చేయండి...



**-మెప్మా పిడి స్వరూప రాణి**
**జమ్మికుంట, మే 27( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే యూనిఫార్మ్స్ కుట్టు కేంద్రాలను సోమవారం మెప్మా పిడి స్వరూప రాణి, కమీషనర్ మొహమ్మద్ అయాజ్, డిఎంసి శ్రీవాణి, ఏడిఎంసి మల్లీశ్వరిలు పరిశీలించారు. అనంతరం పలు కేంద్రాలను పరిశీలించి, యూనిఫార్మ్స్ నాణ్యతగా ఉండేలా ప్రభుత్వం ఇచ్చిన సూచనల మేరకు మన్నిక తో,విద్యార్థులకు సాయిపడ కొలతలతో కుట్టాలని, యూనిఫార్మ్స్ కుట్టుట వేగవంతం చేయాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు సతీష్, సీఎల్ఆర్పీలు జ్యోతి, మంజుల, ఆర్పీలు, కుట్టు మిషన్ నిర్వాహకురాలు అభేద భాను లతో పలువురు పాల్గొన్నారు.

## వీధి దీపాలు వెలగడంలేదు...



**జమ్మికుంట, మే 27( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని ప్రధాన రహదారిలో గాంధీ చౌరస్తా నుంచి రైల్వే వంతెన వరకు ఏడు వీధి దీపాలు గత ఐదు రోజులుగా వెలగడంలేదు.దీనితో బస్టాండ్ ప్రాంతంలో చీకటి నెలకొంది.రహదారి ప్రక్కన వ్యాపారం చేసుకుంటున్న వీధి వ్యాపారస్తులు,ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి వీధి దీపాలను సరి చేయాలని కోరుతున్నారు.

# బోనమెత్తిన వొడితల ప్రణవ్...



**ఇల్లంతకుంట, మే27(మనవార్త ప్రతినిధి )**
ఇల్లంతకుంట మండలం మల్యాల, లక్ష్మాజిపల్లి గ్రామాలలో సోమవారం నిర్వహించిన బీరన్న బోనాల ఉత్సవాలలో భాగంగా వందలాది మంది మహిళలు నెత్తిన బోనాలు పెట్టుకుని డప్పు చప్పుల మధ్య నృత్యాలు చేస్తూ బీరన్నకు బోనాలను సమర్పిం చారు. బోనాల వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన ప్రణవ్ కు స్థానికులు, మహి ళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ప్రణవ్ నెత్తిన బోనమెత్తుకొని బీరన్నకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో కులదేవతల పండుగలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం అని, గ్రామ దేవతలను పూజించడం వల్ల గ్రామంలోని ప్రజలు సుఖశాంతులతో ఉండటంతో పాటు పాడిపంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో ఉంటారని భక్తుల ప్రగాఢ విశ్వాసం అని అన్నారు. గ్రామ దేవతల ఉత్సవాలు జరపడం మంచి సాంప్రదాయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకుల తోపాటు మండల పరిధిలోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రవరంలో విత్తనం కొనుగోలు విషయంలో రైతులు అవగాహన..



**వేములవాడ, మే 27 (మన వార్త ప్రతినిధి నందు):**
రుద్రవరం గ్రామం లో విత్తనం కొనుగోలు విషయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు అనే అంశం పైన రైతులతో ఉదయం 10 గంటలకు వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామపంచాయతీ వద్ద వ్యయసాయ అధికారి అనూష మీటింగ్ ఏర్పాటు చేసి అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమం లో తాజా మాజీ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి, సెక్రటరీ దిలీప్ రెడ్డి, వంకాయల లక్ష్మి రాజం (HM) మాజీ ఎంపీటీసీ వంకాయల భూమయ్య,మెడికల్ రాజిరెడ్డి, కత్తి కనుకయ్య,అతికం కనుకయ్య, బొంగొని మల్లయ్య, గుండెల్లి హన్మాండ్లు, పి.వి నర్సయ్య, సంతపురి మహేందర్ రెడ్డి, కూస బాల్ రెడ్డి, తాడెం నర్సయ్య,కూస రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నూతన చట్టాలపై అధికారులు,సిబ్బంది అవగాహన పెంచుకోవాలి

**-జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ఐపిఎస్..**



**వేములవాడ, మే 27 (మన వార్త ప్రతినిధి నందు):**
నూతన చట్టాలపై పోలీసు సిబ్బంది సంపూర్ణ అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు. జూలై 1 నుంచి భారత ప్రభుత్వం నూతన నేర న్యాయ చట్టాలు – 2023 అమలులోకి తేనున్న నేపథ్యంలో పలు కేసుల దర్యాప్తు, విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. దానిలో భాగంగా జిల్లా పరిధిలోని అధికారులకు, సిబ్బందికి అవగాహన కల్పించేలా జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.ప్రతి పోలీసు అధికారికి, సిబ్బందికి నూతన చట్టాలపై అవగాహన ఉంటేనే రానున్న రోజుల్లో బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను ఎలా స్వీకరించాలి, ఏఏ సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలి, స్టేషన్ బెయిల్ కు ఎవరు అర్హులు, చార్జీషీట్ ఎలా తయారు చేయాలి, నిందితులకు శిక్షలు ఖరారు చేయడంలో దర్యాప్తు అధికారులు ఎలా వ్యవహరించాలి తదితర అంశాలపై కొత్త చట్టంలో మార్పులు చేర్పులు చేశారు అన్నారు. భారత న్యాయ వ్యవస్థ ఎన్నో సవాళ్లను ఎదుర్కొన్నదనీ, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగిందన్నారు. ఇప్పుడు అమలులోకి రానున్న నూతన చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియం వంటి అంశాలతో శాంతిభద్రతల పరిరక్షణలో మైలురాయిగా నిలుస్తోందన్నారు. నూతన చట్టాల ద్వారా కేసుల దర్యాప్తు, విధానాలు, విచారణ పద్ధతుల్లో మార్పు వస్తుందని, ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు వీలదొరుకుతుందన్నారు. ప్రతి ఒక్కొరూ నూతన అంశాలను క్రమశిక్షణతో నేర్చుకోవాలని సూచించారు. ఇంత కాలం పాటిస్తున్న పాత విధానాలలో నూతన ధి చట్టాలకు విరుద్ధమైన వాటిని ఎట్టిపరిస్థితుల్లోనూ పాటించకూడదని, నూతన సెక్షన్ల ప్రకారం మాత్రమే వివిధ రకాల కేసులను నమోదు చేయా లని చేయాల్సి ఉంటుందని సీపీ సూచించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలోని పోలీస్ అధికారులకు, సిబ్బంది కి తెలంగాణ పోలీస్ అకాడమీలో నూతన చట్టలపై శిక్షణ పొందిన అధికారులతో బ్యాచ్ ల వారిగా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమం లో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ కిరణ్ కుమార్ ఐటి కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గంలో పోలింగ్ బూత్ లను సందర్శించిన రాష్ట్ర నాయకులు ఎడవల్లి కృష్ణ...

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మే 27 (మన వార్త ప్రతినిధి పాలుగుణ)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మెల్సీ ఎలక్షన్ల సందర్భంగా నియోజకవర్గంలో ఉన్న అన్ని పోలింగ్ బూత్ ల వద్దకు వెళ్లి బూత్ ల సరళిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ కంచెర్ల చంద్రశేఖర్, నాయకులు అల్లా మురళీ, ప్రసిడెంట్ పితంబరం,వైస్ ప్రసిడెంట్ రజాక్,ఎబ్లాక్ అద్యక్షులు చావా వీరయ్య చౌదరి,మెరెడ్డి జనార్దన్ రెడ్డి,నాగేంద్ర త్రివేది,ముత్యాల హనుమంతరావు చీకటి కార్తీక్,శివ ప్రసాద్,ఏలూరి రాజు,బీఎన్ చారి,సాంబయ్య,చిన్ని మధుసూదన్ రావు,కోదురుపాక రాజేంద్ర ప్రసాద్,యాకూబ్, పూర్ణ,కొప్పుల రమేష్,దేవిలాల్, గోవర్దన్,సారంగా ఫణి,జెట్టి బో మోహన్,రాజ్ గౌడ్, వెలేటి వెంకటేశ్వర్లు, వాసాల వెంకట్, 13 బూత్ ఇంచార్జ్ శివ, సిపిఐ నాయకులు బత్తుల నారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఏ సమస్యా ఉన్న తన దృష్టి కి తీసుకు రావాలి

**-ప్రజలకు అందుబాటులో ఉంటాను**

**-ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి...**



**మల్కాజ్గిరి జిల్లా మే 28 (మన వార్త ప్రతినిధి: అంతోని)**
మల్కాజ్గిరి జిల్లా మచ్చ బొల్లారం 133 డివిజన్ లో బొల్లారం ఎయిర్ ఫోర్స్ రోడ్డు మా సంతోషి నగర్ (బుడగ జంగాల బస్తి) వాసులు కార్తీక్, నవీన్ , రూపేష్, పవన్ మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి నిలి కలిసి బస్తీ సమస్యలు ఓపెన్ నాలో చెత్త వ్యర్థాలు పేరుకుపోవడం వలన దోమలు వృద్ధి చెంది దానివల్ల డెంగ్యూ వ్యాధులు రావడంతో చిన్న పిల్లలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలుపగానే వెంటనే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యను పరిష్కరించారు.ఈ సందర్భంగా మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఏ సమస్యా ఉన్న తన దృష్టి కి తీసుకు రావాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆయా సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

## ఓటు హక్కు వినియోగించుకున్న స్వతంత్ర అభ్యర్థి జల్లారపు రమేష్



**భద్రాది కొత్తగూడెం జిల్లా మే 27ట మన వార్త సుజాతనగర్ (ప్రతినిధి పాలుగున)**
నల్గొండ ఖమ్మం వరంగల్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ బరిలో నిలబడిన మిమిక్రీ కళాకారుడు జల్లారపు రమేష్ గెలుపు ప్రజాస్వామ్యానికి మలుపు అనే నినాదంతోటి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీలో ఉన్నారు సోమవారం జరిగిన ఎన్నికల్లో సుజాతనగర్ హై స్కూల్ పోలింగ్ వద్ద తన స్వతంత్ర అభ్యర్థి ఓటును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ పట్టుబద్దుర్లు ఎటువంటి పలోభాలకు గురికాకుండా తమ ఓటును వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారు అన్నారు రాజకీయాల్లోకి వచ్చిన నేను ప్రజలకు ఏదో చేస్తానని మాయమాటలు చెప్పలేదు అన్నారు నన్ను గెలిపిస్తే కనీస బాధ్యతతో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈ సందర్భంగా తెలియజేశారు ఏది ఏమైనా మార్పుతోనే పురోగతి సాధ్యమవుతుందని ఈ సందర్భంగా వివరించారు.

# మాస్ ప్రేక్షకులను మెప్పిస్తుంది




**మన వార్త** మాస్ ప్రేక్షకులను మెప్పిస్తుందివిశ్వక్ సేన్ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి, గోపీచంద్ ఇన్నుమూరి సహ నిర్మాతలు. కృష్ణ చైతన్య దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో నేహా శెట్టి, అంజలి కథానాయికలుగా నటిస్తున్నారు. ఈనెల 31వ తేదీన ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో కథానాయిక అంజలి మీడియాతో ముచ్చటించింది. 'ఇందులో నేను రత్నమాల పాత్రని పోషించాను. ఈ పాత్ర చేయడం నాక్కూడా కొత్తగా ఉంది. ఇలాంటి పాత్ర చేయడం, ఈ తరహా సంభాషణలు నా నోటి నుంచి రావడం ఇదే మొదటిసారి. నా పాత్రను మలిచిన తీరు చాలా బాగుంటుంది. కృష్ణ చైతన్య ఈ కథ చెప్పినప్పుడు.. ఈ పాత్రకు నన్ను ఎంపిక చేయడానికి కారణం ఏంటని అడిగితే, మీరు ఈ పాత్రకు న్యాయం చేయగలరనే నమ్మకం ఉందన్నారు. ఆయన ఏ నమ్మకంతో చెప్పారో తెలియదు కానీ.. ఇంత మంచి పాత్ర పోషించినందుకు సంతోషంగా ఉంది. ఈ పాత్రలోని వైవిధ్యమే నన్ను ఈ సినిమా చేయడానికి అంగీకరించేలా చేసింది. ఈ సినిమాలో విశ్వక్ సేన్ పాత్రతో నా బంధం స్వీట్‌గా ఉంటుంది. మా పాత్రల పేర్లు కూడా ఒకేలా ఉంటాయి. ఆయన రత్నాకర్, నేను రత్నమాల. ఇద్దరినీ రత్న అని పిలుస్తారు. నా ఆహార్యం, నేను పలికే సంభాషణలు కొత్తగా ఉంటాయి. మనసులో ఏది అనుకుంటే అది బయటకు చెప్పే పాత్ర. రత్నమాల నా సినీ కెరీర్ లో గుర్తుండిపోయే పాత్ర అవుతుంది. ఇది అందరూ చూసి ఎంజాయ్ చేసే సినిమా. ముఖ్యంగా మాస్ ప్రేక్షకులకు బాగా నచ్చుతుంది' అని అంజలి అన్నారు.

# ఓటీటీలోకి 'ఆ ఒక్కటి అడక్కు'..?




కామెడీ స్టార్ అల్లరి నరేష్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.కామెడీ మూవీస్ తో ఎంతగానో అలరించిన నరేష్ ..ఆ తరువాత వరుసగా ఫ్లాప్స్ అందుకోవడంతో నరేష్ కామెడీ సినిమాలకు కాస్త బ్రేక్ ఇచ్చాడు.యాక్టింగ్ స్కోప్ వున్న సీరియస్ పాత్రలను ఎంచుకొని ప్రేక్షకులను మెప్పించే ప్రయత్నం చేసాడు.అల్లరి నరేష్ నటించిన నాంది,ఉగ్రం వంటి యాక్షన్ మూవీస్ ప్రేక్షకులను ఎంతగానో మెప్పించాయి.ఇలా వరుస యాక్షన్ మూవీస్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్న నరేష్ రూటు మార్చి మళ్ళీ తన స్టైల్ ఆఫ్ కామెడీ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అల్లరి నరేష్ నటించిన లేటెస్ట్ కామెడీ మూవీ "ఆ ఒక్కటి అడక్కు"..ఈ సినిమాలో అల్లరి నరేష్ సరసన "ఫరియా అబ్దుల్లా" హీరోయిన్ గా నటించింది. ఈ సినిమాను మల్లి అంకం తెరకెక్కించారు.భారీగా ప్రమోషన్స్ చేయడంతో ఈ సినిమాపై ప్రేక్షకులలో మంచి అంచనాలు ఏర్పడ్డాయి.కానీ ఈ సినిమా రిలీజ్ అయి మోస్తరు విజయం సాధించింది. ఈ సినిమా కథ బాగున్నా కథనంలో కొత్తదనం లేకపోవడంతో యావరేజ్ గా నిలిచింది.ఇదిలా ఉంటే ఈ సినిమా ఇప్పుడు ఓటిటిలోకి వచ్చేందుకు సిద్ధం అయినట్లు సమాచారం.ఈ సినిమా ఓటిటి హక్కులను ప్రముఖ ఓటిటి ఫ్లాట్ ఫామ్ అమెజాన్ ప్రైమ్ దక్కించుకుంది.ఈ సినిమా మే 31 న స్ట్రీమింగ్ రానున్నట్లు ఓ వార్త వైరల్ అవుతుంది.త్వరలోనే మేకర్స్ ఓటిటి రిలీజ్ పై అధికారిక ప్రకటన ఇవ్వనున్నట్లు సమాచారం .

# కెకెఆర్ విజయంలో మాస్టర్ మైండ్



**మన వార్త** గత రెండు సీజన్లలో ఏడో స్థానంలో నిలిచిన జట్టు.. ఈ సారి ఫైనల్‌కి వస్తుందని, అది కూడా టాప్ ప్లేస్‌తో అని ఊహించగలరా? కానీ అది జరిగింది. ఇంకా చెప్పాలంటే అతను వచ్చేలా చేశాడు.ఆ జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్ కాగా, ఆ వ్యక్తి ఆ జట్టు మెంటార్ గౌతమ్ గంభీర్. కోల్‌కతా మేనేజ్‌మెంట్ మళ్లీ ఏరికోరి మెంటార్‌గా తెచ్చుకున్న గంభీర్.. జట్టుకు మూడో ట్రోఫీ అందించి తనెందుకు స్పెషలో నిరూపించాడు. సీజన్ ప్రారంభానికి ముందు చెన్నై, ముంబయి, బెంగళూరు, లఖ్‌నవూ టైటిల్‌కి హాట్ ఫేవరెట్లు. ఈ నాలుగు నుంచి రెండు టీమ్‌లు ఫైనల్‌కు వస్తాయని క్రికెట్ విశ్లేషకులు కూడా అంచనాలు వేశారు. అనూహ్యంగా కోల్‌కతా నైట్‌రైడర్స్ అదరగొడుతూ వచ్చింది. తొలి రోజుల్లో గాలి వాటం విజయాలు అన్నారు కానీ.. ఆ తర్వాత నైట్‌రైడర్స్ మామూలు జట్టు కాదు అని తేల్చేశారు. ఏకంగా 20 పాయింట్లు సాధించి ప్లేఆఫ్స్‌కు వచ్చింది. అక్కడా డేంజరస్ బ్యాటింగ్ ఉన్న సన్‌రైజర్స్‌ను ఓడించి ఫైనల్‌లోకి అడుగు పెట్టింది. మళ్లీ అదే జట్టు ఫైనల్‌కి వస్తే.. అక్కడా అదే తీరును ప్రదర్శించి ఐపీఎల్ 17వ సీజన్ విజేతగా నిలిచింది. ఆ టీమ్ ఇదంతా చేసింది అంటే.. దాని వెనుక మాస్టర్ మైండ్ గౌతమ్ గంభీర్. జట్టు బాధ్యతలు చేపట్టడంతోనే ట్రోఫీ సగం గెలిచినట్లు ఫ్యాన్స్ ఖుషీ అయ్యారు అంటే అతని ప్రత్యేకత అర్థం చేసుకోవచ్చు. గతంలో జట్టుకు నాయకుడిగా రెండుసార్లు కప్ అందించింది గంభీర్ అని ప్రత్యేకంగా గుర్తు చేయాల్సిన అవసరం లేదు. ఇక ఇప్పుడు జట్టులోకి అతను రావడం, జట్టుకు కప్ రావడంతో 'నైట్‌రైడర్స్‌ను సన్‌రైజర్స్‌కి నైట్‌మేర్స్‌గా మార్చిన గంభీర్' అంటూ ఫ్యాన్స్ తెగ పొగిడేస్తున్నారు. కోచ్ చంద్రకాంత్ పండిత్‌తో కలసి గంభీర్ తీసుకున్న నిర్ణయాలు, సభ్యులను ప్రోత్సహించిన విధానమే ఈ సక్సెస్‌కు కారణమని టీమ్ విజయాలను డీకోడ్ చేసినవాళ్లు చెబుతున్నారు.

# ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్



**మన వార్త** ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్‌యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్స్ బ్యానర్ పై హీరో కార్తికేయ గుమ్మకొండ హీరోగా నటిస్తున్న సినిమా 'భజే వాయు వేగం'. ఐశ్వర్య మీనన్ హీరోయిన్. హ్యాపీ డేస్ ఫేమ్ రాహుల్ టైసన్ కీలక పాత్రను పోషిస్తున్నారు. ప్రశాంత్ రెడ్డి దర్శకుడు. ఈ నెల 31న ఈ సినిమా రిలీజ్ కానుంది. ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్‌మెంట్స్ సంస్థ ఈ చిత్రాన్ని దేశవ్యాప్తంగా విడుదల చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ చిత్ర ట్రైలర్‌ను ఐమాక్స్‌లో ఘనంగా రిలీజ్ చేశారు.డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ,'ఇదొక మంచి ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్. ఒక కామన్ మ్యాన్ అసాధారణ సమస్యలో ఇరుక్కుంటే అందులో నుంచి ఎలా బయటపడ్డాడు అనేది అన్ని ఎమోషన్స్ కలిపి ఇంట్రెస్టింగ్ స్క్రీన్ ప్లేతో చూపిస్తున్నాం' అని తెలిపారు. 'నేను ఇప్పటిదాకా చేసిన సినిమాల్లో కథ విన్నప్పటి నుంచి ఎప్పుడు రిలీజ్ అవుతుందా మూవీ అని ఎక్కువగా ఎదురు చూసింది ఈ సినిమాకే. ఆరేళ్ళ నా జర్నీలో ఒక పర్ఫెక్ట్ మూవీతో నా అడుగు ముందుకు పడలేదని అనిపిస్తుంటుంది. ఆ వెలితిని భజే వాయు వేగం తీరుస్తుంది' అని హీరో కార్తికేయ చెప్పారు. హీరోయిన్ ఐశ్వర్య మీనన్ మాట్లాడుతూ, 'మా ట్రైలర్ మీకు నచ్చిందని అనుకుంటున్నాను. ఈ నెల 31న రిలీజయ్యే సినిమా కూడా అలాగే నచ్చుతుంది. స్పై సినిమా కంటే ముందు నేను సైన్ చేసిన చిత్రమిది' అని తెలిపారు

# ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్



ఫీల్ గుడ్ ఎంటర్‌టైనర్‌దర్శకుడు కె.విజయభాస్కర్ స్వీయ దర్శకత్వంలో సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'ఉషా పరిణయం' టైటిల్‌తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. విజయభాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపైకె.విజయభాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో విజయ భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తెలుగు అమ్మాయి తాన్వీ ఆకాంక్ష ఈ చిత్రంతో హీరోయిన్‌గా పరిచయం కాబోతుంది. శనివారం ఈ చిత్ర టీజర్ విడుదల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా దర్శక, నిర్మాత విజయ భాస్కర్ మాట్లాడుతూ,'ఉషా పరిణయం ప్రేమకు నా నిర్వచనం. ఇదొక మంచి లవ్‌స్టోరీ. సినిమా లవర్స్‌కు ఫుల్‌మీల్స్‌లా ఉంటుంది. అన్ని ఎమోషన్స్ ఈ చిత్రంలో ఉన్నాయి. సంగీతంలో ధ్రువన్ విశ్వరూపం చూస్తారు. నా కూతురు శ్యామల ఈచిత్రానికి హీరో, హీరోయిన్‌కు కాస్ట్యూమ్ డిజైనర్‌గా కాకుండా నాకు ఈ ప్రొడక్షన్ విషయలో ఎంతో హెల్ప్ చేసింది. కమల్ నేనుఅనుకున్న పాత్రకు నటుడిగా హండ్రెడ్ పర్సెంట్ న్యాయం చేశాడు' అని తెలిపారు. 'అందరి సపోర్ట్‌తో ఈ సినిమా కంప్లీట్ చేశాం. ఆర్.ఆర్. ధ్రువన్ ఈ చిత్రానికి మంచి సంగీతాన్ని ఇచ్చాడు' అని హీరో శ్రీ కమల్ చెప్పారు. హీరోయిన్ తాన్వి ఆకాంక్ష మాట్లాడుతూ,'అన్ని ఏజ్ గ్రూప్‌లకు నచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది' అని చెప్పారు.

# 'అఖండ 2' పై క్రేజ్ రూమర్ వైరల్..?



**మన వార్త** నందమూరి నట సింహం బాలకృష్ణ,స్టార్ డైరెక్టర్ బోయపాటి శ్రీను కాంబినేషన్ లో వచ్చిన "అఖండ" మూవీ ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు . హై వోల్టేజ్ యాక్షన్ మూవీగా తెరకెక్కిన ఈ సినిమా బాలయ్య కెరీర్ లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ మూవీగా నిలిచింది.ఈ సినిమాలో బాలయ్య అఘోర పాత్రలో అద్భుతంగా నటించి మెప్పించాడు.ఈ సినిమాలో బాలయ్య సరసన ప్రగ్య జైస్వాల్ హీరోయిన్ గా నటించింది.కరోనా సమయంలో థియేటర్స్ లో సినిమా విడుదల కావడానికి సంకోచిస్తున్న సమయంలో బాలయ్య సినిమా థియేటర్స్ లో రిలీజ్ అయి భారీగా కలెక్షన్స్ సాధించింది. ఇదిలా ఉంటే ఈ సినిమాకు సీక్వెల్ ఉంటుంది అని దర్శకుడు బోయపాటి గతంలోనే ప్రకటించాడు.ప్రస్తుతం బాలయ్య యంగ్ డైరెక్టర్ బాబీ డైరెక్షన్ లో సినిమా చేస్తున్నాడు.ఈ సినిమా బాలకృష్ణ 109 వ మూవీగా తెరకెక్కుతుంది.ఈ సినిమా పూర్తి అయినా వెంటనే బాలయ్య బోయపాటి కాంబినేషన్ లో మూవీ తెరకెక్కుతుంది.తాజాగా "అఖండ 2 " గురించి క్రేజీ అప్డేట్ వైరల్ అవుతుంది.ఈ సినిమా మరో 2 నెలల్లో సెట్స్ పైకి వెళ్తుందని సమాచారం.షూటింగ్ కోసం అరకు ,కొచ్చి ,లాంటి ప్రదేశాలను మూవీ యూనిట్ పరిశీలిస్తున్నట్లు సమాచారం.దక్షిణ భారత దెస గొప్పతనాన్ని చూపించే సీన్స్ ఈ చిత్రంలో ఉండనున్నట్లు సమాచారం.త్వరలోనే మేకర్స్ ఈ చిత్రం గురించి అధికారిక ప్రకటన చేయనున్నారు.

# దీప పసిడి వెలుగు



**మన వార్త** భారత స్టార్ జిమ్నాస్ట్ దీప కర్మాకర్ నవ చరిత్ర సృష్టించింది. 21 నెలల నిషేధం ముగించుకుని 30 ఏండ్ల వయసులో మళ్లీ వాల్ట్ విన్యాసం మొదలుపెట్టిన దీప కర్మాకర్ ఆసియా జిమ్నాస్టిక్స్ చాంపియన్‌షిప్స్‌లో పసిడి పతకం సాధించింది. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత్ నుంచి ఎవరూ స్వర్ణం సాధించలేదు. దీప కర్మాకర్ ఈ ఘనత సాధించిన తొలి భారత జిమ్నాస్ట్‌గా నిలిచింది. 2015 ఆసియా చాంపియన్‌షిప్స్‌లో కాంస్యం సాధించిన దీప కర్మాకర్.. ఈ సారి పతకం రంగు పసిడికి మార్చుకుంది. మెడల్ రేసులో ఎనిమిది మంది జిమ్నాస్ట్‌లు పోటీపడగా.. దీప కర్మాకర్ రెండు వాల్ట్ విన్యాసాల్లో సగటు 13.566 పాయింట్లు సాధించింది. నార్త్ కోరియాకు చెందిన జిమ్నాస్ట్‌లు కిమ్ సన్ (13.466), జో (12.966) వరుసగా రజత, కాంస్య పతకాలు సాధించారు. 2016 రియో ఒలింపిక్స్ వాల్ట్ ఫైనల్లో నాల్గో స్థానంలో నిలిచి తృటిలో పతకం చేజార్చుకున్న దీప కర్మాకర్.. 2014 గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడల్లో కాంస్య పతకం సాధించింది. గత ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత జిమ్నాస్ట్‌లు అశీష్ కుమార్ (2006), దీప కర్మాకర్ (2015), ప్రణతి నాయక్ (2019, 2022) కాంస్య పతకాలు సాధించారు.

# నన్ను ఎవరు అర్థం చేసుకోలేదు..



**మన వార్త** ఎన్నో రోజులుగా భారత క్రికెట్ ప్రేక్షకులు అందరినీ అలరిస్తూ వచ్చిన ఇండియన్ ప్రీమియర్ లీగ్ సీజన్ ఇక ఇటీవల ముగిసింది. ఇటీవల కోల్కత్తా నైట్ రైడర్స్, సన్రైజర్స్ హైదరాబాద్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్తో ఐపీఎల్ టోర్నీ కి శుభం కార్డు పడింది అయితే ఈ ఐపీఎల్ సీజన్లో ఎవరు టైటిల్ విజేతగా నిలుస్తారు అనే విషయంపై ఇక క్లారిటీ వచ్చేసింది.ఫైనల్ మ్యాచ్లో అద్భుతంగా రానించి విజయం సాధించిన కోల్కతా జట్టు మూడవసారి ఐపిఎల్ టైటిల్ ను ముద్దాడింది అని చెప్పాలి. ఈ క్రమంలోనే కోల్కతా జట్టును ఈ సీజన్లో ఎంతో సమర్థవంతంగా ముందుకు నడిపించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ పై ప్రశంసలు వర్షం కురుస్తున్నాయ్. జట్టులో ఎంతమంది స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ ఆ జట్టుకు కెప్టెన్ ఎంతో ముఖ్యమని.. అలాంటి సమర్థవంతమైన కెప్టెన్ ఉన్నాడు కాబట్టి కోల్కత జట్టుకు విజయం వరించింది అంటూ అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. అయితే టీం ఇండియాలో స్టార్ ప్లేయర్గా కొనసాగుతున్న అయ్యర్ గత కొంతకాలం నుంచి ఒడిదుడుకులు ఎదుర్కొంటున్నాడు. ఎ ఇలాంటి సమయంలోనే అటు బీసీసీఐ కూడా అతన్ని సెంట్రల్ కాంట్రాక్టు నుంచి తప్పిస్తూ నిర్ణయం తీసుకుంది. ఇది కాస్త మరింత సంచలనంగా మారిపోయింది అని చెప్పాలి. ఇక ఇదే విషయం గురించి ఇటీవల స్పందించాడు. వన్డే వరల్డ్ కప్ తర్వాత తాను తీవ్రమైన వెన్ను నొప్పితో బాధపడినట్లు చెప్పుకొచ్చాడు అయ్యర్. కానీ తన బాధ ఎవరూ పట్టించుకోలేదని వాపోయాడు. సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయినప్పుడు బాధనిపించింది అంటూ చెప్పుకొచ్చాడు.